ఆనతియ్యగదవే అందుకే కాచుకున్నాడను

ఆనతియ్యగదవే అందుకే కాచుకున్నాడను
పూనుక నీవెంతసేర్పరివైనా భువి మనసు ఫేదను నేను ||పల్లవి||

కొలిచేమనేబంట్లు నీకు గోటానగోట్లుగలరు నిన్ను దెలిసేమనే జ్ఞానులు తెందేప లున్నారు
తలచివరములడిగేవారలు తలపెంట్రుకలందరు వారె యిల సందడిలో నాకొలువు యెటువలె నెక్కీనో ||ఆన||

పనులకు బాల్పడినవారు బ్రహ్మాదిదేవతలట వినతులు సేయదొడంగినవే వేదరాసులట మునుకొని
ధ్యానించువారు మునులెందరైనాగలరట వినయపునామనవిసనవులకు వేళ లెపుడు గలిగెనో ||ఆన||

వున్నతితోడుత నిన్నుమోచుటకు గరుడడు శేషుడు నీకు అన్నిటాను నీకాగిటిలోపల నలరీ నలమేల్మంగ
యెన్నగ శ్రీవెంకటేశా నన్నును యేలితి వింతటిలోనె పన్నినవామొక్కులు నీకేబాగుల జేరినో ||ఆన||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla